జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 29 మే 2025

www.prajajyothinews.com



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

- తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్
- తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు





## పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్
- ఎలాంటి అవకతవకలకు తావులేదు.
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి..



దేవరకొండ మే 28 (ప్రజా జ్యోతి ) ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టల పంపిణీ కార్యక్రమానికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పట్టాల పంపిణీ పేదలకు అందించారు అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ కూడా ఇచ్చిన ప్రతి హామీని విడుదలవారీగా అమలు చేస్తున్నామని వివరించారు దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రతి పేదవానికి ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు

## పోచంపల్లిలో విదేశీయుల సందడి



భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)సాంస్కృతిక వారసత్వం ఇక్కడ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన చేనేత కళను విదేశాలకు చాటి చెప్పేందుకు భారతదేశ కేంద్రీయ విదేశీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా నాలుగవ రోజు విదేశీయులు భూదాన్ పోచంపల్లికి వచ్చారు. చేనేత కళా పునర్వి యూనిట్ ను ఆఫ్రికా ఖండం నుండి 15 దేశాలకు చెందిన 30 మంది మీడియా ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. “ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకతకంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో

## నకిలీ విత్తనాలు కల్తీ ఎరువులు అమ్మితే కఠినచర్యలు తప్పవు

### - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి మే 28(ప్రజాజ్యోతి న్యూస్) జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశలో జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లలోని ఎరువుల డీలర్స్ , విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు,



## లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

- లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ

జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ

భువనగిరి,మే 28(ప్రజాజ్యోతి) రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**- తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్**

**- తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు**







**కోదాడ టౌన్ ,మే 28 (ప్రజాజ్యోతి):** తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సమాజమే దేవాలయం ప్రజలే దేవులు అని చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్. నల్లగొండ పార్లమెంటు పార్టీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను కొల్లు.సత్యనారాయణ. గుండు నాగేశ్వరరావు. నెల్లూరు వెంకటేశ్వర్లు. కోదాడ రేవంత్ రెడ్డి. షేక్ బాబా షర్ఫుద్దీన్. చావా హరినాథ్. సజ్జ రామ్మోహన్ రావు. రావిళ్ళ జనార్ధన్. బత్తిని రవీంద్ర. ముంద్రా రవి. కొమ్మినేని నాగేశ్వరరావు. జహీర్. పొందూరు నాగరాజు. చల్లా వెంకటనారాయణ. చల్లా ఏడుకొండలు. జనార్దన్ రెడ్డి. మాదాల రాంబాబు.నర్రా రమేష్. పొనుగుబాటి సీతారామయ్య. సోమపొంగ సహదేవ్. సజ్జ హరిప్రసాద్. చిట్టూరి మాధవరావు. దండా నాగేశ్వరరావు. బుర్రా హనుమంతరావు. నంబూరు లక్ష్మయ్య. బండార అశోక్. కట్ల లింగారావు. బండారు బాబురావు. భావన సత్యం. సిరి పురపు సుభాష్ చంద్రబోస్ పసల వీరయ్య. గాడి పర్తి పూర్ణచంద్రరావు. వాసిరెడ్డి కృష్ణారావు. భాస్కర్ రావు. లింగా జగన్. ముత్తవరపు శ్రీవత్సవ. వెంకటి. వనపర్తి నాగేశ్వరరావు. ముత్తవరపు వెంకయ్య. ఎర్ర నరసయ్య. కోదాటి లక్ష్మీనారాయణ. బెల్లం సుబ్బారావు. నరసింహారావు. సూరిబాబు. సుబ్బారావు. సాయి. శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**- ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

**తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్**





**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):** తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పలువురు కాకతీయ సేవాసమితి సభ్యులు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి సేవా సమితి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర్లు, సెక్రటరీ వేమూరి సురేష్, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, గంట సత్యనారాయణ, మాధవరావు, జనపనేని కృష్ణారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, ముంద్ర రవికుమార్, మేకల వెంకట్రావు,కర్రీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది

**-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**



**చండూరు మే 28 (ప్రజా జ్యోతి):** తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహద పడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 25 వ తేదీ ఆదివారం నాడు నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నల్లగొండ నందు జరిగినవి. ఇట్టి పోటీలలో చండూరు మండల కేంద్రంకు చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో టి. వేదాన్షి ఒకటవ తరగతి, కె. రిత్విక్ ఏడవ తరగతి, ఎం మధు శ్రీ 8వ తరగతి ముగ్గురు విద్యార్థులు బంగారు పతకంను, ఎం ఉదిత్ వెండి పతకంలను సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి, పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ట్రైనర్ రమేష్, వెంకటేశ్వర్లు, యాదయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు నమ్మితే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తాం.

**-సిఐ రామకృష్ణారెడ్డి**



**మునగాల మే 28 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని విత్తన దుకాణాలలోని విత్తనాలను మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాజు తో పాటు పరిశీలించారు. స్థానిక విత్తన దుకాణాల్లోని వచ్చిన వరి విత్తనాలను, కంపెనీలను, రకాలను, స్టాక్ రిజిస్టర్ లను, బిల్ బుక్కులను, సర్టిఫికెట్లను, లైసెన్సులను పరిశీలించారు. మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లుగా ఎవరైనా గుర్తించినట్లయితే తమ దృష్టికి తీసుకుని రావాలని అట్టి వారిపైనేరుగా పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్ దుకాణాల డీలర్లు రామ్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, చలసాని ప్రసాద్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుంటే ఆమరణ నిరాహారదీక్ష చేస్తాం

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా**



**మునగాల మే 28 (ప్రజా జ్యోతి): -** బీసీలకు 42% రిజర్వేషన్లపై జీవో జారీచేసి.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. ఈ అంశాన్ని కేంద్రపై నెట్టేసి తప్పించుకుంటే 1000 మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటాం' అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా హెచ్చరించారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులు, బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై ముందు కెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని, అలాకాకుండా చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.'చలో ఢిల్లీ' నిర్వహించి ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు మొగిలిచర్ల సత్యనారాయణ, రావులపెంట రాజబాబు, మేకపోతుల వెంకటేశ్వర్లు, పింగిలి వెంకన్న, గండు నారాయణ, రావులపెంట పరుశురాములు, తుమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి వెంకటమ్మ మృతి బాధాకరం..

**-బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్...**



**దేవరకొండ, మే 28(ప్రజా జ్యోతి )** దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లకవరపు మల్లయ్య సోదరి దొడ్డి వెంకటమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పట్టణములో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పిఏ పల్లి మండల అధ్యక్షుడు ఎల్లుగురి వల్లపురెడ్డి,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు,బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మకాం చంద్రమౌళి,యువజన విభాగము పట్టణ అధ్యక్షులు పొట్ట మధు, కార్యదర్శి జమీర్ బాబా,బాలు, సంజీవ ,నరేష్, అల్వాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలి



**తుర్కపల్లి మండలం, మే 28 (ప్రజా జ్యోతి)** పంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ అరుణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపురం, కోనాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరైతు కూడా తమ క్షేత్రంలో పచ్చి రొట్టె పెంపకమును వివరిస్తూ జీలుగా, జనుము,పెసర మినుములు చల్లుకోవాలని అన్నారు. తర్వాత 45 రోజులకు సాగు పెట్టి పొలంలో బాగా కలియ దుండడం వలన చాలా మురిగి భూమికి పోషకాలు లభిస్తాయని అన్నారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అవిలబించాలని అలా చేయడం వలన భూసారం పెరిగి చీడపీడలు ఉధృతి తగ్గుతుందన్నారు. నీటి యజమాన్య పద్ధతులు రసాయనిక ఎరువులు వాడటం గురించి వివరించారు. యూరియాలో డి ఏ పి వాడకాన్ని తగ్గించాలని, పెట్టుబడి ఖర్చు తగ్గించాలని అన్నారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని కల్తీ విత్తనాల నుండి బయటపడవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల, డాక్టర్ హింధూధర్ రెడ్డి ,ఏఈఓ లు పృధ్వీరాజ్, రాకేష్, రైతులు బాల నరసింహారెడ్డి, ఆగభూషి, రాజు, , తిరుపతిరెడ్డి, నర్సిరెడ్డి, శీను, జహంగీర్ ,చంద్రయ్య ,కనకయ్య పాల్గొన్నారు

## శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందు నడపాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు**



**హుజూర్ నగర్ మే 28 (ప్రజా జ్యోతి)** శాస్త్రీయమైన ఆలోచనలతో దేశాన్ని ముందుకు నడిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. బుధవారం సిపిఐ పట్టణ మహాసభ నాయకులు మామిడి వెంకయ్య, సుందరి పద్మ, జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా సిపిఐ పార్టీ ఉద్యమిస్తుంది అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ది క్రియాశీలక పాత్ర అన్నారు. నిజమైన దేశభక్తిని మొదటి నుంచి కమ్యూనిస్టు లు నిరూపించుకున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, మండవ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, మామిడి నరసయ్య, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, చేన్నగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారిలో రాజకీయ చైతన్య తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే

**- జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):** తెలుగు వరల్డ్ రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుదే అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా బుధవారం సాగర్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్**

**- ఎలాంటి అవకతవకలకు తావులేదు.....**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..**





**దేవరకొండ మే 28 (ప్రజా జ్యోతి )** ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టల పంపిణీ కార్యక్రమానికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పట్టాల పంపిణీ పేదలకు అందించారు అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ కూడా ఇచ్చిన ప్రతి హామీని విడుదలవారీగా అమలు చేస్తున్నామని వివరించారు దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రతి పేదవానికి ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు మొదటి విడతగా నియోజకవర్గంలోని ఉన్న మండలాల్లో 3,500 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని తెలిపారు రానివారికి రెండో విడతలో అందజేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగవని వచ్చిన ప్రతి పేదవానికి ఇండ్లు అందజేస్తామని లబ్ధిదారులకు తమ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు ఎవరైతే ఇండ్లను నిర్మించుకోకుండా ఉంటారో వారి యొక్క ఇందిరమ్మండ్లను లిస్టులో నుండి తొలగిస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అన్ని మండలాల్లోని ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం: క్యామ మల్లేష్ యాదవ్



**తుంగతుర్తి, మే 28,(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జ్ క్యామ మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మత్తులు మరిచి కేసీఆర్ పై అక్రమ కేసులు పెడుతుందని, వ్యవసాయ రంగం విషయంలో గత రెండు నెలలుగా రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయకుండా రైతుల వడ్లు మొలకలు ఎత్తుతున్నాయని, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని, రైతాంగానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీలిచ్చి సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది అని, రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారిందని, సీఎం, మంత్రులకు పరిపాలనపై అవగాహన లేదని, ఇందిరమ్మ ఇండ్లకు ఇందిరాగాంధీ పేరు పెట్టి అప్రతిష్ట పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలో ఒక్క ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము ప్రభుత్వానికి లేదని, ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, దుగ్యాల రవీందర్ రావు, తడకమళ్ళ రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, తెడ్డు హరిబాబు, దూదిగాని లింగయ్య, దేశబోయిన హరీష్, తాళ్లపల్లి యాకయ్య, సురేష్, చిట్టి, గోపగాని వెంకన్న, బానోత్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి పెంపొందించేందుకు ఐవీవో చేస్తున్న కృషి అభినందనీయం

**- ప్రముఖ సినీ నటుడు సుమన్**







**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):** ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఇండియన్ వేటరన్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సింగారం వెళ్లే దారిలో ఐవివో రోడ్డులో ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను సందర్శించి మాట్లాడారు. ఆర్మీలో దేశ రక్షణలో సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా ఐవివో పేరిట ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అనంతరం పాహల్గంలో మృతి చెందిన భారతీయులకు ఆపరేషన్ సింధూర్ లో మృతి చెందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐవిఓ సభ్యులు హీరో సుమన్ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. హీరో సుమన్ కు ఐ వి ఓ స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రవీందర్ రావు ఆమోదంతో నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ సామినేని ప్రమీల పిల్లర్ డాక్టర్ మధుసూదన్ రావు, డిసిప్లేన్ కమిటీ చైర్మన్ కే వెంకన్న, యూత్ సెక్రటరీ వెస్ట్ మహాదేవ్, యూత్ వింగ్ సెక్రటరీ ఈస్ట్ నవీన్, జిల్లా కోఆర్డినేటర్ షేక్ రహీం, స్టాలిన్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రవాణా సౌకర్యార్థం అండర్ పాస్ లు నిర్మించాలి:సిపిఎం

## సీపీఎం ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల కి వినతి పత్రం అందజేత



**చిట్యాల మే 28(ప్రజా జ్యోతి)** చిట్యాల జాతీయ రహదారిపై కొత్త గా నిర్మించే అండర్ పాస్ వే బ్రిడ్జి తో పాటు అదనంగా మరో రెండు చోట్ల నిర్మించి ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు సిపిఎం బృందం , వ్యాపారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి అధనపు అండర్ పాస్ వే ల నిర్మాణం పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అదే విధంగా మండలంలో అర్హులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పెద్ద కాపర్తి చెర్వు నుండి చిన్నకాపర్తి వరకు పిల్లాయిపల్లి కాల్వ తవ్వే పనులు పొడిగించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి,మండలి చైర్మన్ లకు రైతులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్,లోడే విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి కుమారి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు.

## -కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి



**మునగాల మే 28 ( ప్రజా జ్యోతి):-** ములకలపల్లి కుమారి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరంలోటు అని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వట్టెపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు, దేవరం వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో టేకు శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, తిమ్మారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మారెడ్డి వీర రాఘవరెడ్డి, పోటు దుర్గారావు, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తిరుమలగిరి మాజీ ఎంపీపీ జెగ్రిపోతుల యాదగిరి శోభారాణి, సిపిఎం హుజూర్ నగర్ పోసనబోయిన హుస్సేన్, సీనియర్ నాయకులు ములకలపల్లి సీతయ్య,మండల కార్యదర్శి సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ నీరుకొండ శ%శీ%బయ్యతదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఒంటెద్దు నరసింహారెడ్డి



**పాలక వీడు, మే 28(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మూసివొడ్డు సింగారం గ్రామంలో బుధవారం సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ బిక్షం, మాజీ ఎంపిటిసి యశోద రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మల్లేపల్లి కోటయ్య, కొండల్, నాగిరెడ్డి లక్ష్మారెడ్డి, పసుపులేటి సైదులు, సతీష్, ఆలయ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు సభ్యులు, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి



**తుర్కపల్లి మండలం, మే 28 (ప్రజా జ్యోతి)** జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి లతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో రాష్ట్రం వెనుకబడిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి, ఆలేరు నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నారని తెలిపారు .తెలంగాణ అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సోనియాగాంధీ అందిస్తే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేయలేదని అన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు గత ప్రభుత్వంలో 9.8 టీఎంసీలు అనంతరం 4.8 టీఎంసీలు అని చెప్పి మాటలతోటే కాలం గడిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వము అని నిరూపించుకోవడానికి గంధ మల్ల రిజర్వాయర్ను 1.4 టిఎంసీలతో ఆరు నుండి 700 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రాజెక్టుతో 12 మండలాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆరు తారీఖున ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల్లో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉంటారని అందుకోసం 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్టలో 25 కోట్ల రూపాయలతో వేద పాఠశాలను, కొత్తగా ఏర్పడిన మోటకొండూరు మండలంలో మూడు ప్రభుత్వ భవనాలకు ఎమ్మార్వో,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాలకు 15 కోట్లతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కొలనుపాక బ్రిడ్జ్ నిర్మాణానికి 7.5 కోట్లతో, కాల్వపల్లి బ్రిడ్జికి 7.5 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజ్ అని చెప్పి ఐదేళ్లు గడిచిన ఇంతవరకు స్థలాన్ని చూడలేదని, నిధులు కేటాయించలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదగిరిగుట్ట ప్రాంతంలో 20 ఎకరాల్లో 170 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయలతో గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు, నియోజకవర్గంలో సుమారు 1500 కోట్ల రూపాయలతో పలు పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఆలేరు అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సభకు 50 వేల మందితో సభను విజయవంతం చేయాలని అన్నారు .అందుకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు కల్తీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు:

## - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి మే 28(ప్రజాజ్యోతి న్యూస్)** జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశలో జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఎరువుల డీలర్స్ , విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, తో ఆయిల్ ఫామ్ సాగుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున అందుకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ షాపుల యాజమానులు షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, తదితర పురుగుల మందులు స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక, విత్తన ప్యాకెట్ల వంటి స్టాక్ వివరాలు, షాపుల ముందు బోర్డుల పై ఉంచాలన్నారు. మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై సంబంధిత మండల వ్యవసాయ అధికారికి తెలియజేసి అట్టి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎరువులు ,విత్తనాలు బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు రైతులతో సమన్వయం చేసుకుంటూ విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేదని అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు ఎరువులు స్టాక్ లేదన్న మాట జిల్లాలో ఎక్కడ కూడా రాకుడదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు అధిక మోతాదులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయ సమయంలో సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా కొనుగోలుదారుకు అందించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్స్ లను రద్దుచేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని సత్యసాయి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసి రైతులకు విక్రయిస్తున్న కంపెనీ విత్తనాల వివరాలు తెలుసుకున్నారు. రైతుల కోరిక మేరకు అన్ని కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తన విక్రయ సమయంలో కొనుగోలుదారుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, నకిలీ, నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు విత్తన ప్యాకెట్లను భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని, జిల్లాలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండేలా, ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వంట నూనెల కొరత అధిగమించేందుకు మరియు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహించడానికి సబ్సిడీపై మొక్కలు, ఎరువులు, డ్రిప్ ను అందిస్తున్నది. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించుట కొరకు ఎకరానికి రూ. 50,918/- వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్ మరియు మొదటి నాలుగు సంవత్సరాల పాటు తోటల యాజమాన్యం మరియు అంతరపంటల సాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆయిల్ పామ్ విస్తరణ పథకం క్రింద 3500 ఎకరాలు భౌతిక లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ మరియు టి జి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట కు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ పామ్ సాగు ను చేపట్టి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు . కావున భూమి, నీటి వసతి, కరెంట్ సదుపాయం కలిగిన ప్రతి రైతు ఆయిల్ పామ్ ను సాగు చేసుకోడానికి ముందుకు వచ్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవాల్సిందిగా కోరడమైనది. వ్యవసాయ , ఉద్యాన మరియు మరియు టి జి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో గ్రామ మరియు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులకు ఆయిల్ పామ్ పంట పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు తమ ఎరువులను అధిక ధరలకు ఇక్కడ కూడా విక్రయించారు విక్రయిస్తే అట్టి వారిపై పీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు సర్టిఫైడ్ అయిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు. నిషేధితమైన విత్తనాలు కూడా విక్రయిస్తే చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ-పాస్ మిషన్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డీలర్లకు అందజేశారు. తదుపరి ఆయిల్ ఫామ్ సాగు అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి,ఎ డి ఎ నీలిమ, మండల వ్యవసాయ అధికారులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి



**హుజూర్ నగర్, మే 28 (ప్రజా జ్యోతి)**: ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, డివైఎఫ్ఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోనీ ప్రభుత్వవైద్యశాలను డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. పలు సమస్యలపై మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ అధికారి డాక్టర్ రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నిచగా వారు వివరణ ఇస్తూ ముఖ్యంగా డాక్టర్స్ కొరత ఉందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను డాక్టర్స్ నియమించాలని అన్నారు. తెలంగాణలోని ఒక 100 పడకల ఏరియా హాస్పిటల్‌లో సుమారు 120 నుండి 160 మంది, అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది ఉండవచ్చు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఉండాల్సిన సిబ్బంది కన్నా వివిధ విభాగాల్లో 47మంది సిబ్బంది తక్కువగా ఉన్నారు. కావున వాటిని దృష్టిలో పెట్టుకొని భర్తీ చేయాలని అన్నారు. ల్యాబ్ కు సంబంధించిన రక్త పరీక్ష విషయంలో కూడా కొంత సమయం పడుతుంది రిపోర్టు రావడానికి, అలాగే కొన్ని సమస్యలు గుర్తించడం జరిగింది. 24గంటలు వైద్య సేవలు అందేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రస్తుత వర్షాకాలం నేపద్యం లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు రామాల అనిల్, సహాయ కార్యదర్శి గొబ్బి అబ్రహం, పట్టణ కమిటీ సభ్యులు పాలపాటి నరసింహారావు, తాటికొండ కిషోర్, నక్కిన బోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత చెంతకే శాస్త్రవేత్త

**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి):** సాగులో రైతులకు ఎదురయ్యే సమస్యలను తీర్చేందుకు శాస్త్రవేత్తలే వారి ముంగిటకు రాబోతున్నట్లు కెవికె హెడ్ ఇంచార్జ్,సీనియర్ సైంటిస్ట్ డి నరేష్ తెలిపారు. పరస్పర చర్చల ద్వారా రైతుల అనుమానాలను నివృత్తి చేయనున్నారు. ప్రయోగశాల నుంచి భూమికి"అనే నినాదంతో,వ్యవసాయ పరిశోధనాలయాల్లో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, విత్తనాలను,ఎరువులను మరియు ఇతర వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని నేరుగా రైతులకు చేరవేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మే 29 నుంచి జూన్ 12 వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రోజూ 3 గ్రామాలు చొప్పున 23 మండలాల్లోని గ్రామాలను హైదరాబాదు నుండి ఐ.సి.ఏ. ఆర్,కే. వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు %ఌ% వ్యవసాయ విస్తరణ అధికారులు మూడు బృందాలు గా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా రాబోయే వానకాలంకి అనువైన పంటలు,అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్దతలు,నూతన సాంకేతిక పరిజ్ఞానం,యాంత్రీకరణ, భూసార పరీక్షలు,డ్రోన్ వినియోగం,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.




# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

## -పతంజలి డిజియం యాదగిరి



**అనంతగిరి ,మే 28(ప్రజా జ్యోతి)** నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ తెలంగాణా డివిజన్ మేనేజర్ బి యాదగిరి అన్నారు. బుధవారం మండలం లోని లక్కారం గ్రామం లో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను అయన సందర్శించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో సుమారు ఐదు వేయుల ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందించే రాయుతిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆయిల్ పామ్ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, దొంగల బెడద ఉండదని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని దళారుల ప్రమేయం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్,,పతంజలి క్షేత్ర సహాయకులు ఎం నరేష్,రైతులు బొల్లు రామకృష్ణ, జి రోహిణి, నజర్ తదితరులు పాలుగోన్నారు.

# బిజెపి చండూరు మున్సిపల్ అధికార ప్రతినిధిగా: విజయ్

**చండూరు మే 28 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మండలం కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో పార్టీ చండూరు మున్సిపల్ అధికార ప్రతినిధిగా కారింగు విజయ్ ని పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, సీనియర్ నాయకులు సముద్రాల వెంకటేశం, ఇరిగి ఆంజనేయులు, పార్టీప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమశంకర్, పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, కార్యవర్గ సభ్యులు వీరమల్ల రామ్ శెట్టి, బూత్ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, తోకల రవీందర్, చెరుపల్లి కృష్ణ, బోయపల్లి కిరణ్, పున్న అరుణోదయ, గన్నవరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ పరామర్శ



**పాలక వీడు, మే 28 ( ప్రజా జ్యోతి):**సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం ముసి వొడ్డుసింగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేపల్లి కోటయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకోగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి మల్లెపల్లి కోటయ్య గారి ఇంటికెళ్లి వారిని పరామర్శించారు. ఇట్టి కార్యక్రమంలో పాలకీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ బిక్షం,మాజీ ఎంపిటిసి యశోద రామారావు, కొండల్, రాగిరెడ్డి లక్ష్మారెడ్డి, పసుపులేటి సైదులు, సతీష్, ఆలయ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు సభ్యులు మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ అజ్మీరా రమేష్ నాయక్ సన్మానించిన హెూటల్ యాజమాన్య సంఘం సభ్యులు



**మల్లేపల్లి, మే 28, (ప్రజాజ్యోతి):** మల్లేపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అజ్మీర రమేష్ నాయక్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సన్మానించిన మల్లేపల్లి మండల హెూటల్ యాజమాన్య సంఘం సభ్యులు వారితో ఎస్సై రమేష్ నాయక్ మాట్లాడుతూ హెూటలలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆహార పదార్థాన్ని అందించి ఎలాంటి అవకతవకలు జరగకుండా పదిమందికి ఉపయోగపడే విధంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఫుడ్ కోడ్ యాజమాన్యం, రంగీలా దాబా యాజమాన్యం, నందిని దాబా యాజమాన్యం, సీతారా ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లికి మొక్కి... నవదంపతుల ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) బుధవారం పర్యటించారు. గ్రామంలో కొలువై ఉన్న బంగారు మైసమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దస్రు నాయక్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, ధీరవత్ రవితేజ,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్ధు నాయక్, కుర్ర నాగు నాయక్, మాజీ ఎంపీటీసీ ధీరావత్ నెహ్రూ నాయక్, మాజీ సర్పంచులు లింగ నాయక్, వెంకటేశ్వర్లు, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై గ్రామపంచాయతీని సందర్శించిన అధికారులు



**చండూరు మే 28 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మండలం ఉడతలపల్లి గ్రామపంచాయతీని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామపంచాయతీలో మొత్తం 65 ఇండ్లుకు అనుమతి రాగ, 18 ఇండ్లు నిర్మాణం మొదలుపెట్టారు అందులో 12 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ నిర్మాణం జరిగినవి. ఇంకా 47 ఇండ్లు మొదలు కావలసినవి. ఇందిరమ్మ ఇండ్లపై బుధవారం అధికారులు ఉడతలపల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు.

## ఓయూ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్

**చిట్యాల మే 28 (ప్రజా జ్యోతి)** ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ హాస్టల్ కి చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్ సోదరులు మేడి వెంకటేష్,మేడి రమేష్ లు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి లింగయ్య మారమ్మ లకి మూడవ సంతానం. కాగా శ్రీనివాస్ సోదరులు సైతం ప్రభుత్వ ఉద్యోగస్తులే వెంకటేష్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు), మేడి రమేష్ మేడి (ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏడిఈ) గా విధులు నిర్వహిస్తున్నారు. చివరి వారైనా శ్రీనివాస్ చీఫ్ వార్డెన్ గా ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**- ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి**

**- ఎన్టీఆర్ అభిమాన సంఘం సూర్యాపేట**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 28(ప్రజాజ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి,ప్రముఖ సినీ నటుడు,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ సూర్యాపేట అభిమాన సంఘం నాయకులు నేరేళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న పాత్రలో నటుడిగా తెలుగుజాతి వారికి సుపరిచితుడని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన హయాంలో అనేక సంస్కరణలు, రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందేలా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, గోపగాని కగిరిగౌడ్, కొండగడుపుల సూరయ్య, తప్పెట్ల శ్రీరాములు, గునగంటి మధు, కారింగుల వేణు, కొండా రాజీవ్, పోలగాని ఉపేందర్, ఎలుగూరి వెంకటేశ్వర్లు, గునగంటి వెంకటేశ్వర్లు, గునగంటి కృష్ణ,తోట శ్రీను,పొదిళ్ల హరిరామ ప్రసాద్,నేరేళ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ విజయాన్ని హర్షిస్తూ తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

**- పందుల సత్యం గౌడ్**

**చండూరు మే 28 (ప్రజా జ్యోతి):** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత సైన్యం విరోచిత పోరాటం చేసి పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయడంలో కీలక పాత్ర వహించిన సైన్యానికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తిరంగా యాత్ర ర్యాలీ ని విజయవంతం చేయాలని మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న శుక్రవారం సాయంత్రం 3గంటలకు చండూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ మైదానం నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని, పార్టీలకు అ-తీతంగా యువజన సంఘాలు, జాతీయ వాదులు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిలుగా బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పిల్లి రామరాజు యాదవ్ పాల్గొంటారు. జాతీయ జెండాలతో ప్రధాన వీధుల గుండా సాగే ర్యాలీ మెయిన్ సెంటర్ లో ముగుస్తుంది అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,



జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, అధికార ప్రతినిధి కారింగు విజయ్, వీరమళ్ళ రాంశెట్టి, బూత్ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, తోకల రవీందర్, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, బోయపల్లి కిరణ్, గన్నవరం నాగరాజు, కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**- లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ**



**భువనగిరి,మే 28(ప్రజాజ్యోతి)** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29,30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,లబ్దిదారుల ఎవరూ ఆందోళనపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు,ట్రాలీలు,కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ,1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో, 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించేసహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని,రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని,మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జడ్పీసి ఈ ఓ, శోభారాణి,చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి డి ర్ డి ఓ నాగిరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం

**సూర్యాపేట టౌన్,మే 28(ప్రజాజ్యోతి):** శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 450 మార్కులు పైగా ఉత్తీర్ణత సాధించిన యాదవ సంఘం విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఐ ఫంక్షన్ హాల్ లో నగదు బహుమతితో పాటు షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు ఒట్టే జానయ్య యాదవ్, శ్రీకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఊర రామమూర్తి,యాదవ సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ వజ్జ వీరయ్య యాదవ్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలే బోయిన నర్సయ్య యాదవ్, ఊర గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# ఇలా..బాధ్యతలు చేపట్టి ఆలా ప్రక్షాళన మొదలుపెట్టిన స్పెషల్ ఆఫీసర్..!

**- పలువురికి షోకాజ్ లు, మెమోలు అందజేసిన**
**- మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్**





**మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి ): -** మిర్యాలగూడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వెంటనే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన అమిత్ కు కమిషనర్ ఎం డీ యూసుఫ్, డిఇ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య లు మొక్క అందజేసి, శాలువాతో సత్కరించారు. మున్సిపల్ కార్యాలయ పనితీరు, పరిస్థితి తెలుసుకున్న ఆయన విలేఖరులతోమాట్లాడుతూ మున్సిపాలిటీలో విధులకు సక్రమంగా రాని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సరెండర్ చేసినట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో పని చేసే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించాలని డైరెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్ లను ఎందుకు సస్పెండ్ చేయకూడదని షోకాజ్ నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా కార్యాలయంలో పని చేసే ముగ్గురికి సెక్షన్ లు మార్చినట్టు, మెమోలు ఇచ్చినట్టు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు . అనంతరం కార్యాలయం లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఎలా పని చేస్తున్నారో ఆరా తీశారు. ఉద్యోగులు చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేయాలని కోరారు. విధుల పట్ల అలసత్వం వహించినా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోచంపల్లిలో విదేశీయుల సందడి







**భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)** సాంస్కృతిక వారసత్వం ఇక్కడ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన చేనేత కళను విదేశాలకు చాటి చెప్పేందుకు భారతదేశ కేంద్రీయ విదేశీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా నాలుగవ రోజు విదేశీయులు భూదాన్ పోచంపల్లికి వచ్చారు. చేనేత కళా పునర్వి యూనిట్ ను ఆఫ్రికా ఖండం నుండి 15 దేశాలకు చెందిన 30 మంది మీడియా ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకతకంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు. అనంతరం గ్రామంలో చీరల తయారీని పరిశీలించారు. కొంతమంది చీరల షాపింగ్ చేశారు. వీరితోపాటు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు ముండ్రా బసవయ్య

**- ముండ్రా బసవయ్య మృతి బాధాకరం**
**- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**

**కోదాడ టౌన్ ,మే 28 (ప్రజా జ్యోతి):** విశ్రాంత ఉపాధ్యాయుడు కవి రచయిత గాయకుడు నటుడు ముండ్రా బసవయ్య మృతి బాధకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం ముండ్ర బసవయ్య సంతాప సభ కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముందుగా ముండ్రా బసవయ్య చిత్రపటానికి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ డాక్టర్ జాస్తీ సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దారని అన్నారు. కవిగా, రచయితగా, గాయకుడిగా, నటుడిగా అన్ని రంగాల్లో తనదైన ముద్రను వేశారని సమాజ చైతన్యానికై తన వంతు బాధ్యతగా ఎన్నో పుస్తకాలను రాసి సామాజిక చైతన్యానికి వారు విశేషంగా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. వారి మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి నివాసానికి వచ్చిన సినీ హీరో సుమన్

**వాడపల్లి మన మధ్యన లేకపోవడం బాధాకరం**



**కోదాడ టౌన్, మే 28(ప్రజా జ్యోతి):** కోదాడ మాజీ సర్పంచ్ వాడపల్లి వెంకటేశ్వర్లు నివాసానికి ప్రముఖ సినీ హీరో సుమన్ విచ్చేసి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో వాడపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో వాడపల్లి తో తనకున్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిత్యం పేద ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండేవాడని తన మిత్రుడు మన మధ్యన లేకపోవడం బాధాకరమని వాడపల్లి సతీమణి రంగమ్మ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. సుమన్ రాక సందర్భంగా వాడపల్లి కుమారుడు స్టాలిన్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునగాల వెంకటేశ్వర్లు, ఓరుగంటి పాండు, మునగాల శ్రీనివాసరావు, గట్ల శ్రీను, గట్ల కోటేశ్వరరావు, దేవిక, పైడిమర్రి వెంకటనారాయణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## భార్గవి హాస్పటల్ ప్రారంభం

**- నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 28(ప్రజాజ్యోతి):** ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఐఎంఎ అధ్యక్షులు ఆనంద్ దండ్గే అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భార్గవి హాస్పటల్ ను ప్రారంభించి మాట్లాడారు మనుషులకు ఆ బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అని అలాంటి వైద్య రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకొని పదిమంది ప్రాణాలు కాపాడేందుకు ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని సూర్యాపేట పట్టణ సుదూర ప్రాంతాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం అతిథులను శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డాక్టర్ సుధీర్ జనరల్ ఫిజీషియన్,మేనేజ్మెంట్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై

**వృద్ధురాలి చెంతకు వచ్చి ఫిర్యాదు స్వీకరణ**
**వృద్ధురాలి సమస్యను పరిష్కరించిన ఎస్సై నరేష్**



**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి) :** వృద్ధురాలి సమస్యను పరిష్క రించి ఎస్ఐ చలికంటి నరేష్ మానవత్వం చాటుకున్నరు. మండల కేంద్రానికి చెందిన పిన్నపురెడ్డి రంగమ్మ తన మనవళ్లు తనకు చెందిన ఇంటి స్థలంలో ఇల్లు కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఈ వయసు లో తాను ఆపే ప్రయత్నం చేయ లేకపోతున్నానని తన సమస్యను పరిష్కరించాలంటూ తోపుడు బండిపై నడవలేని స్థితిలో ఉన్న రంగమ్మ పోలీస్ స్టేషన్ కి వచ్చిన విషయాన్ని గమనించిన ఎస్సై వృద్ధురాలి చెంతకు వచ్చి స్వయంగా సమస్యను తెలుసుకుని లిఖితపూర్వకంగా ఫిర్యాదును తీసుకుని వృద్ధురాలి సమస్యను పరిష్కరించారు. ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్న వారిని పిలిచి సమస్యను పరిష్కరించారు. ఈ వయసులో ఆమెను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆమె మనవళ్లకు, బంధువులకు ఎస్ఐ సూచించారు. మళ్లీ ఏదైనా సమస్య తలెత్తితే తనకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఆమెకు హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించిన తీరుపై ఎస్సై ని పలువురు అభినందించారు.

## చెస్ తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది



**సూర్యాపేట టౌన్,మే 28(ప్రజాజ్యోతి):**చెస్ పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణా రెడ్డి,మైత్రి గ్లోబల్ స్కూల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నరసింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనగామ క్రాస్ రోడ్డు నుండి పిల్లలమర్రి పోయే రోడ్డులో గల మైత్రి గ్లోబల్ స్కూల్ నందు మైత్రి గ్లోబల్ స్కూల్ అండ్ గ్లోబల్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అండర్-7, 9, 11, 13,15 విభాగాలలో బాలబాలికలకు నిర్వహించిన చెస్ పోటీలలో విజేతలకు నగదు బహుమతి,షీల్డ్ లను అందజేసి మాట్లాడారు. విద్యార్థులు నేడు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చదరంగంతో వ్యూహాత్మక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యాలు,జ్ఞాపకశక్తి మెరుగుపడతాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ నెమ్మాది వెంకటేశ్వర్లు,రాడికల్ చెస్ అకాడమీ డైరెక్టర్ అనిల్ కుమార్,రిటైర్డ్ హెడ్మాస్టర్ కట్కూరి రవీందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఆఫ్ ఎంజి రామానుజన్ పాపయ్య,శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ పరుశురాములు,విప్లవ్ కుమార్,చీఫ్ ఆర్బిటర్స్ రవికుమార్,కిరణ్,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## తనువు మనసు ఆత్మను ఏకం చేసే ఒకే ఒక సాధన యోగ

### - మునగాల వైద్యాధికారి రవీందర్



**మునగాల మే 28 (ప్రజా జ్యోతి):-** తనువు మనసు ఆత్మను ఏకం చేసేది ఒకే ఒక సాధనం యోగా అని మండల వైద్యాధికారి రవీందర్ అన్నారు ఈనెల 24న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో యోగా శిక్షకులు చెవుల భవానితో కలిసి బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అనునిత్యం యోగా సాధన చేయడం వల్ల ప్రజలకు మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్. కృష్ణవేణి, వైద్య సిబ్బంది, ఆశ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్కు అంతరాయం.

**మునగాల మే 28 (ప్రజాజ్యోతి ):-** మునగాల మండలం రేపాల సబ్స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని పీడర్లకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్కు అంతరాయం జరుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని మునగాల మండల విద్యుత్ ఏఈ తెలిపారు.

## కంఠ మహేశ్వర స్వామి దీవెనలు అందరిపై ఉండాలి

### అరుణ జ్ఞాపకార్థం సీసీ రోడ్డు

### టిఆర్ఎస్ నాయకులు పోలంపల్లి ఆనందబాబు గౌడ్



**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి):**కంఠ మహేశ్వర స్వామి కృపతో ప్రజలు,గౌడ కులస్తులు ఆనందంగా ఉండాలని టిఆర్ఎస్ నాయకులు పోలంపల్లి ఆనందబాబు గౌడ్ అన్నారు. బుధవారం గరిడే పల్లి మండలం కీతవారి గూడెం గ్రామంలో వేంచేసిన శ్రీ సూరమంబిక సమేత కంఠ మహేశ్వర స్వామి దేవాలయం నందు ప్రహరీ గోడ,30 వేల రూపాయలతో కాళీ ప్రదేశంలో సిసి రోడ్డు ను భార్య అరుణ జ్ఞాపకార్థం వేశారు. బాబు కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో గౌడ్ కులదైవమైన కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ పండుగను జూన్ నెలలో గౌడ కులస్తులతో కలిసి ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ నర్సింగ్ సైదులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెండెం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు,మాజీ ఉప సర్పంచ్ గుండు సైదులు గౌడ్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి ):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాగర్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఘనత గురించి పలువురు మాట్లాడారు. పూనాటి లక్ష్మీనారాయణ, రాము, గంగాధర్, కృష్ణ, దుర్గ, వెంకట్ రత్నం లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

టిడిపిఆధ్వర్యంలో పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ చిత్రపటానికి, బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన శ్రీనివాస్, టిడిపి తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసుల సత్యం, వేములపల్లి సింగల్ విండో చైర్మన్ జడ రాములు యాదవ్, మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, చవల వెంకటేశ్వర్లు టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఉప్పలపాటి గోపాల కృష్ణ, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంత



రాములు, రాష్ట్ర దళిత విభాగం నాయకులు నూక పంగు కాశయ్య, రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు మచ్చా సైదులు పార్లమెంట్ సాంకేతిక విభాగం నాయకులు రావిరాల నాగేందర్, అనుముల సైదులు, పోనుగోటి వెంకటేశ్వర్రావు, సీనియర్ నాయకులు కస్తూరి సత్యనారాయణ, మేరెడ్డి మాధవ రెడ్డి, రూపావత్ రమేష్ నాయక్, దాసోజు కాంత చారి, తెలుగుయువత నాయకులు ఇండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవెన్యూ ప్లాంటేషన్ పేరిట జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు వినతి



**మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ మున్సిపాలిటీలో అవెన్యూ ప్లాంటేషన్ పేరిట జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థల జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ , మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం టూటౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో గ్రీన్ బడ్జెట్ కింద పట్టణంలోని బైపాస్ రోడ్డులో నందిపాడు బైపాస్ నుండి ఖలీల్ దాబా వరకు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని సుమారు 70 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. అట్టి నిధులతో 90 రోజుల్లో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాల్సినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని గుర్తు చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావడం మున్సిపల్ అధికారులు బదిలీ కావడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు మొక్కలు నాటకుండానే అవెన్యూ ప్లాంటేషన్ కింద మంజూరైన 70 లక్షల రూపాయలు నిధులను చెక్కు రూపంలో డ్రా చేశారని విమర్శించారు. ఈ విషయం సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలు గా అనేక అవినీతి జరిగిం దని, వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని ఆయా విభాగాలలో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, అయూబ్, గోవర్ధనా ఎల్. మాధవ రెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వర్ రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా




### జెన్సిస్ట్(సమత)సంస్థ నుండి ఉద్యోగ అవకాశాలు

### డాక్టర్ ఘంట గోపాల్ రెడ్డి కళాశాల నుండి ఐదుగురు విద్యార్థులకు ఉద్యోగ కల్పన

**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి):**జెన్సిస్ట్(సమత)సంస్థ నుండి ఉద్యోగ అవకాశాల కోసం గడ్డిపల్లి హార్టికల్చర్ అండ్ పాలిటెక్నిక్ కళాశాల సెక్రటరీ డా,ఎం. స్నేహలత ఆధ్వర్యంలో ఘంట గోపాల్ రెడ్డి కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ప్రముఖ సంస్థ జెన్సిస్ట్ (సమత) కాలేజీలోకి ఆహ్వానించి,క్యాంపస్ లో ఇంటర్వ్యూ నిర్వహించారు. డా,ఘంట గోపాల్ రెడ్డి కళాశాల నుండి ఐదుగురు విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి తీసుకున్న శిక్షణ నైపుణ్య అభివృద్ధి మరియు పరిశ్రమలకు అనుగుణంగా అభ్యాసం చేయడం వలనే మంచి కంపెనీలు క్యాంపస్ కు రావడం జరిగిందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చేసిన ఈ ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇది విద్యార్థులకు కృషికి కళాశాల నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ ద్వారా విద్యాభ్యాసాన్ని ఉపాధితో అనుసంధానం చేయడంలో కళాశాల ముందుండటం గర్వకారణం అన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడ్డ వలస కార్మికుడు



**దామరచర్ల, మే 28, ( ప్రజాజ్యోతి ):** మండలంలోని వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న వలస కార్మికుడు తొరంతి మోజేష్ (35) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం గాజువాక కు చెందిన మృతుడు మోజేష్ వైటిపిఎస్ లోని ఆర్విపిఆర్ కంపెనీలో పెయింటర్ గా పనిచేస్తున్నాడు. మూడు రోజుల క్రితం బైక్ పై నుండి కింద పడి దెబ్బలు తగలడంతో పనికి వెళ్లకుండా అద్దె ఇంట్లోనే ఉంటున్నాడని సమాచారం. కాగా బుధవారం గదిలో ఉరి వేసుకొని ఉండటంతో గమనించిన ఇంటి యజమాని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# నూతన అంగన్వాడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

## మాజీ కౌన్సిలర్ లయీాక్ అహ్మద్



**భువనగిరి,మే 28 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని 30వ వార్డు పహాడీ నగర్ లో నూతన అంగనా ్వడి ,స్కూలు మంజూరు చేయా లని సూపర్ వైజర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ లయీాక్ అహ్మద్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,పహాడి నగర్ లో జనాభా పెరుగు తుండడం తో వార్డు పెద్దగా ఉం డడం వలన అందువల్ల ఇప్పు డున్న అంగన్వాడి స్కూలు సరిపో వడం,లేదని కావున త్వరగా మరో నూతన అంగన్వాడి స్కూలు మంజూరు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మిర్యాలగూడ, మే 28, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామ శివారులో బుధవారం ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఈ కేసులో ట్రాక్టర్ డ్రైవర్, యజమాని మచ్చ రాంబాబు,చౌగాని సతీష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 180 మందికి విజయీభవ ప్రతిభా పురస్కారాలు

## -విజయీభవ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ఇవ్వటం అభినందనీయం

## -సినీహీరో సుమన్



**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):** కోదాడ నియోజక వర్గస్థాయి మరియు మేళ్లచెర్వు,చింతలపాలెం మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల్లో స్కూల్ టాపర్స్ 180 మంది విద్యార్థులకి ప్రతిభా అవార్డ్స్ అందజేయటం జరిగింది. సినీ హీరో సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు బలహీన వర్గాల పేద పిల్లలని విజయీభవ ప్రతిభా అవార్డ్స్ అందించుటం అభినందనీయం అని తెలిపారు అన్నీ రంగాల్లో రాణించాలని, రైతులని సైనికులను ఆదర్శంగా తీసుకొని దేశాసేవకి పునరంకితం కావాలని విద్యార్థులకి స్ఫూర్తినిచ్చారు. విద్య ద్వారా గొప్ప స్థాయికి చేరవచ్చని వివరించారుకార్యక్రమం లో విజయీభవ వ్యవస్థాపకులు చారుగుండ్ల రాజశేఖర్ అధ్యక్షురాలు చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి వంగవేటి లోకేష్





కోశాధికారి రుకుళ్ళ చెన్నకేశవరావు ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యభాబు సత్యాన్వేషణ మండలి నిర్వహకులు సురేంద్రబాబు విజయీభవ మహిళా ప్రతినిదులు పబ్బ గీతా, మాధవివిజయీభవ సభ్యులు రామ్మూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 3 రోజులు,మరో ఇద్దరికి 1 రోజు జైలు శిక్ష

## -ఆరు (06) గురికి జరిమనా

## -సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం

**సూర్యాపేట టౌన్,మే 28(ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ తొమ్మిది మంది (09) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 28-05-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి మూడు రోజులు, మరో ఇద్దరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 2,000/- జరిమానా, అదేవిధంగా



మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఆరు (06) మందికి కలిపి రూ. 6,000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చీదేళ్ల గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం

## డి.ఎస్.పి ప్రసన్నకుమార్




**పెన్ పహాడ్ మే 28 (ప్రజా జ్యోతి):** పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ, కే నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండల సబ్ ఇన్స్పెక్టర్ కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి ప్రసన్నకుమార్ విచ్చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమ శిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, డ్రగ్స్కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. జూన్ 14 నుండి లోక్ అదాలత్ జరుగుతుందని కావున గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో సిసి కెమెరాల అవసరం ఎంతో ఉందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామంలోని నాయకులు యువత ముందుకు వస్తే ఎంత కష్టమైనా ముందుండి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తానని ఎస్ఐ అన్నారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచన విధానం మారిపోతుందని, దీని వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మీరు నడిపే ఏ వాహనమైన ఇన్సూరెన్స్ చేయించుకోవడం వలన చాలా ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి, ప్రవీణ్,, గ్రామ పెద్దలు జూలకంటి వెంకట్ రెడ్డి, ఎడ్ల వెంకట్ రెడ్డి, వెన్న సీతారాం రెడ్డి, కొండమీది వెంకన్న, దొంతగాని రాంబాబు, మడ్డి అంజిబాబు, రాజశేఖర్ రెడ్డి, శ్రీను, వెంకన్న, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, వెన్న సైదిరెడ్డి గ్రామ ప్రజలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల్లో చైతన్యమే లక్ష్యంగా పోలీస్ ప్రజా భరోసా - సీఐ రజిత రెడ్డి

**చింతలపాలెం మే 28 (ప్రజా జ్యోతి) :** గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రజా భరోసా ముఖ్య ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం పిక్లా నాయక్ తండాలో బుధవారం ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని, క్షణికావేశంలో నేరాలకు పాల్పడి, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి పోలీస్ ప్రజా భరోసా ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. యువత సరైన మార్గంలో నడవాలని సూచించారు. ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

